

స్వేచ్ఛ దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఏలూరు జిల్లా
పశ్చిమ గోదావరి జిల్లా

గురువారం,2 అక్టోబర్ 2025

8 పేజీలు







# వృద్ధులు జీవితాంతం సమాజానికి, కుటుంబాలకు సేవ చేసినవారే

- వారి అనుభవాలను, జ్ఞానాన్ని నేటితరం గుర్తించి, గౌరవించాలి
- వృద్ధులను సన్మానించిన మంత్రి, జిల్లా కలెక్టర్
- కాళ్ళకు నమస్కరించి ఆశీస్సులు అందుకున్న పార్థసారథి





**ఆగిరిపల్లి,మేజర్‌న్యూస్** : ఆగిరిపల్లి మండలం అడవినెక్కలం -గ్రామ సచివాలయం వద్ద బుధవారం ప్రపంచ వృద్ధుల దినోత్సవం సందర్భంగా వృద్ధులకు పూలమాలలు,శాలువాలు కప్పి,పండ్లను అందించి మంత్రి కొలుసుపార్ధసారథి,జిల్లాకలెక్టరు కె.వెట్రిసెల్వి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ వృద్ధులు పట్ల సమాజంలో పెరుగుతున్న నిర్లక్ష్యం,వారి హక్కుల పరిరక్షణ ఆవశ్యకతను తెలియజేయడానికి అక్టోబరు 01వతేదీనవృద్ధులు దినోత్సవం జరుపు కుంటున్నా మని తెలిపారు. వృద్ధులకు గౌరవం, సంరక్షణ, అనుభవాలను గుర్తించడం,వృద్ధాప్య సంరక్షణ వ్యవస్థలను బలోపేతం చేయడం మనందరి బాధ్యత అన్నారు. నేటికాలంలో వృద్ధులకు

- తరువాయి 2లో..

## మహిళ ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబానికి సౌఖ్యం

- మిగతా 5 లో..

## పింఛను అందుకుంటూ కన్నీటి పర్యంతమైన వృద్ధుడు

- పిల్లలు పట్టించుకోకపోయినా సిఎం అండగా నిలుస్తున్నారు
- తినడానికి,మందులకు లోటు లేకుండా ఉంది : చంద్రబాబుకు నా వందనాలు



- మిగతా 2 లో..









## ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు ఒకేసారి పెంచడం చరిత్రాత్మకం



- మిగతా 2 లో..

# పింఛను అందుకుంటూ కన్నీటి పర్యంతమైన వృద్ధుడు





– పిల్లలు పట్టించుకోకపోయినా సిఎం అండగా నిలుస్తున్నారు
– తినడానికి, మందులకు లోటు లేకుండా ఉంది
: చంద్రబాబుకు నా వందనాలు

**భీమవరం,మేజర్ న్యూస్ :** ఆర్థిక ఆసరాగా ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు నిలుస్తున్నాయని, లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అన్నారు. బుధవారం భీమవరం ఆదర్శనగర్ కాట్రేగుంటలో డిఆర్డిఏ ఏర్పాటు చేసిన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పాల్గొని లబ్ధిదారులకు స్వయంగా పింఛన్లను పంపిణీ చేశారు.ఉదయాన్నే కాట్రేయగుంటకు చేరుకున్న జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి వీధులన్నీ కలియతిరిగి లబ్ధిదారులను పలకరిస్తూ పెన్షన్లను పంపిణీ చేశారు.పెన్షన్లు పంపిణీ సందర్భంలో లబ్ధిదారులు ఆరోగ్య వివరాలు, ఏం పని చేస్తున్నారు, పిల్లలు ఏం చదువుకుంటున్నారు ఆరా తీశారు.పెన్షన్ల పంపిణీ సందర్భంలో పెన్షన్ అందుకుంటూ ఒక వృద్ధుడు కన్నీటి పర్యంతం అవడం ఆశ్చర్యాన్ని కలిగించింది. పలుమార్లు డబ్బులను కళ్ళకి హద్దుకుంటూ పిల్లలు పట్టించుకోకపోయినా రాష్ట్ర ముఖ్యమంత్రి మాకు పెద్ద మొత్తంలో పెన్షన్ అందించి అండగా నిలుస్తున్నారని, నెలకు రూ.4 వేలు పింఛన్ పొందడం ద్వారా గౌరవంగా బ్రతక గలుగుతున్నాం అన్నారు. తినడానికి, మందులకు లోటు లేకుండా ఉందని రాష్ట్ర ముఖ్యమంత్రికి నా వందనాలు తెలుపుకుంటున్నానన్నారు. ఈ సందర్భంలో జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా మన రాష్ట్ర ప్రభుత్వం పెద్ద మొత్తంలో పింఛన్లు అందజేస్తుందని లబ్ధిదారులు ఉన్నం తలో కొంత దాచుకొని ఆర్థికంగా స్థిరంగా ఉండాలన్నారు. కేంద్ర ప్రభు త్వం వస్తువులపై విధించే జిఎస్టి స్లాబులను తగ్గించి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అమలు చేస్తున్నదని, దీనివలన అన్ని వర్గాల ప్రజలకు ప్రతినెలా రూ.2,500 నుండి రూ.5 వేల వరకు ఆర్థిక ప్రయోజనం కలుగుతు ందన్నారు. వైద్య రంగానికి జీఎస్టీ తగ్గింపు ద్వారా ఎంతో ప్రయోజనం చేకూరిందని, కొన్ని రకాల మందులకు జీఎస్టీ నుండి పూర్తి వెసులుబాటు కల్పించిందన్నారు. ఇటువంటి సేవలు అన్నింటిని ప్రజలు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా బలపడాలని అవగాహన కల్పించారు. నేడు జిల్లా వ్యాప్తంగా 24 రకాల పింఛన్లకు సంబంధించి 2,26,127 మంది లబ్ధిదారులకు రూ.97,40,46,500 పింఛన్లు మొత్తాన్ని పంపిణీ చేయడం జరుగుచున్నదని వెల్లడించారు. పింఛన్లను పంపిణీ కార్యక్రమంలో డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ ఎంఎస్ఎస్ వేణుగోపాల్,ఏపీఓ ఎం శ్రీనివాస్ ప్రసాద్,భీమవరం మున్సిపల్ కమిషనర్ కే.రామచంద్రారెడ్డి, సహాయ కమిషనర్ బి.రాంబాబు, డిఆర్డిఏ, మున్సిపల్ కార్యాలయ సిబ్బంది, జె.ఎస్.పి కొప్పినీడు బాబి,పాల్గొన్నారు.

# ఎరువులు మాయంపై సేల్స్ మాన్‌కు షోకాజ్ నోటీస్

**పెనుమంట్ర,మేజర్ న్యూస్ :** పెనుమంట్ర డీసీఎంఎస్ స్టాక్ పాయింట్లో ఎరువులు మాయంపై సెప్టెంబర్ రెండవ తేదీన దినపత్రికలో ప్రచురణైన వార్తకు చర్యలు చేపట్టామని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్ వెంకటేశ్వరరావు తెలిపారు. స్టాక్ పాయింట్లు 25 టన్నుల యూరియా మాయం అయిందని వచ్చిన కథనంపై విజిలెన్స్ అధికారులు తనిఖీలు చేపట్టారని ఈపాస్ లేకుండా ఒక్కరోజులోనే 23 టన్నుల యూరియా విక్రయించినట్లు డి సీ ఎంఎస్ ఎరువుల విక్రయ కేంద్రంలో సేల్స్ మెన్ గా పనిచేసిన జి రవికు సోకాజ్ నోటీసు జారీ చేశామని చెప్పారు. ఇప్పటికే బీసీ ఎం ఎస్ అధికారులు ఆ సేల్స్ మ్యాన్‌ను విధుల నుండి తొలగించినట్లు వ్యవసాయ అధికారులకు సమాచారం అందించారని ఆరు రోజుల వ్యవధిలో సోకాస్ నోటీస్ వివరణ తీసుకున్నానంతరం తదుపరి చర్యలకు అధికారులను ఆదేశిస్తామని జిల్లా వ్యవసాయ అధికారి జెడ్ వెంకటేశ్వరరావు వివరించారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు ఒకేసారి పెంచడం చరిత్రాత్మకం





– జిల్లాలో 2 లక్షల 60 వేల 765 మందికి రూ.114.14 కోట్లు
– పంపిణీ చేసిన మంత్రి పార్థసారథి,జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి

**ఆగిరిపల్లి,మేజర్ న్యూస్ :** ఆగిరిపల్లి మండలం అడవినెక్కలం – డాక్టరు బి.ఆర్.అంబేద్కర్, బుద్ధగూడెం కాలనీలలో బుధవారం ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లు ప్రతి గడపకు వెళ్ళి, వారి యోగక్షేమాలు, ఆరోగ్య పరిస్థితులు, గ్రామానికి ఇంకా అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలను అడిగి తెలుసుకుని, లబ్ధిదారులకు పెన్షన్లు సొమ్మును రాష్ట్ర గృహనిర్మాణ, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి, జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి సంయుక్తంగా అందజేశారు. ముందుగా బుద్ధగూడెం కాలనీ వద్ద బాబూ జగ్జీవన్ రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి మంత్రి కొలుసు పార్థసారథి, జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గత ప్రభుత్వం రాష్ట్రం మీద రూ. 14 లక్షల కోట్ల అప్పులు భారం పెట్టినా, ఎన్నికల్లో ఇచ్చిన మాటను నిలబెట్టుకునేలా ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి నెలలోనే ఒకేసారి పెన్షన్లు పెంచి,3నెలలు ఏరియర్సుతో కలిపి అందజేసామన్నారు. ప్రతినెల 1వ తేదీ ఉదయాన్నే ప్రతి గడపకు వెళ్ళి పెన్షన్లు సొమ్మును పంపిణీ చేస్తున్నామని, లబ్ధిదారులు ముఖంలో చిరునవ్వు, కళ్ళల్లో ఆనందంతో ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి ఆశీస్సులు అందిస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో పెన్షన్లు దారులకు పంపిణీ చేసే సొమ్ము ఇతర రాష్ట్రాలతో పోలిస్తే పదిరెట్లు ఎక్కువ అని, దేశంలోనే మన రాష్ట్రం అత్యధిక పెన్షన్లు పంపిణీలో ప్రథమస్థానంలో ఉన్నామన్నారు.గత ప్రభుత్వం సంవత్సరానికి రూ 250 రూపాయలు మాత్రమే పెన్షన్లు సొమ్ము పెంచేవారని,మన ప్రజా ప్రభుత్వంలో విడతలు వారీ కాకుండా ఒకేసారి పెంచి మూడు నెలలు బకాయిలు కలిపి లబ్ధిదారులకు అందజేశామని అన్నారు. గత ప్రభుత్వంలో ఉద్యోగులు జీతాలు పెంచమనే మాట అటుంచి మాకు జీతాలు 1వ తారీఖున ఇవ్వండి మహా ప్రభో అనేవారని మంత్రి తెలిపారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పులు కుప్పగా చేస్తే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి అండగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహకారంతో మన ఆంధ్రప్రదేశ్ లో అభివృద్ధి, సంక్షేమం పరుగులు పెట్టిస్తున్నామని అన్నారు.జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పెద్ద మొత్తంలో సామాజిక పెన్షన్లు అందజేస్తున్నదని, సద్వినియోగం చేసుకుని మంచి ఆరోగ్యంతో సమాజంలో గౌరవంగా జీవించాలని అన్నారు. పింఛన్లను ఇంటింటికీ వెళ్ళి పంపిణీ చేసేలా సిబ్బందికి ఆదేశాలు జారీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టరు బొల్లిపల్లి వినూత్న, యంపిడివో బి.భార్గవి, డిప్యూటీ తహశీల్దారు జి.పవన్ కుమార్, మండల వివిధ శాఖల అధికారులు, కూటమి నాయకులు, వివిధరకాలు సామాజిక పింఛన్లు దారులు,వారి కుటుంబ సభ్యులు,స్థానిక ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధులు జీవితాంతం సమాజానికి, కుటుంబాలకు సేవ చేసినవారే

మొదటిపేజి తరువాయి

సరైన సంరక్షణ, ఆదరణ లేదని ఆవేదన వ్యక్తం చేస్తూ,కొన్ని ఏళ్ళు తర్వాత మనం కూడా వృద్ధాప్య దశకు వస్తామని ప్రతి ఒక్కరూ గుర్తు పెట్టుకోవాలని అన్నారు. జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ వృద్ధులకు ఆర్థిక భద్రత, గౌరవం, ఆరోగ్య సంరక్షణ,హక్కులను పరిరక్షించ వలసిన బాధ్యత సమాజంతో పాటు మనందరిపై ఉందన్నారు.నేటియువతవారి అనుభవాలను నేర్చు కుని, గౌరవించి వారి సూచనలు, సలహాలను స్వీక రించాలని అన్నారు.వృద్ధులపట్ల నిర్లక్ష్యం, వేధింపులు వంటి సమస్యలుపై అవగాహన కలిగించాలని అన్నారు. భద్రతతో కూడిన జీవితాన్ని వృద్ధులకు అందించడానికి ప్రతి ఒక్కరూ ముందుకురావాలని జిల్లా కలెక్టరు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టరు బొల్లిపల్లి వినూత్న,జిల్లా వ్యవసాయ జెడి షేక్ హబీబ్ భాషా,జిల్లా పరిషత్తు సిఇవో యం.శ్రీహరి, యంపిడివోబి.భార్గవి,డిప్యూటీ తహశీల్దారు జి.పవన్ కుమార్, వివిధశాఖల అధికారులు, సచివాలయ ఉద్యోగులు,కూటమి నాయకులు, రైతులు, గ్రామ ప్రజలు, వృద్ధులువారి కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## జీఎస్టీ తగ్గింపుతో బ్లాక్‌మార్కెట్ దందాకు చెక్ : ఎమ్మెల్యే చంటి



**ఏలూరు, మేజర్ న్యూస్:** కేంద్ర ప్రభుత్వం జీఎస్టీ విధానాన్ని తీసుకొచ్చి బ్లాక్‌మార్కెట్ దందాకు పూర్తిస్థాయిలో చెక్ పెట్టిందని ఎమ్మెల్యే బడేటి చంటి పేర్కొన్నారు. కేంద్రం జీఎస్టీని రెండు స్లాబుల విధానంలోకి తీసుకురావడం ద్వారా తమ జీవన ప్రమాణాలను మరింత మెరుగు పరుచుకునేందుకు పేద, మధ్యతరగతి ప్రజలకు వెసులుబాటు కలిగిందని స్పష్టం చేశారు. 23వ డివిజన్ ఫిరంగుల దిబ్బలో జీఎస్టీ విధానంపై ప్రజలకు అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే బడేటి చంటి. జీఎస్టీ విధానంలో కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన మార్పులను వివరిస్తూ రూపొందించిన కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల ప్రజలకు న్యాయం చేయాలనే సత్ సంకల్పంతో ఎన్డీయే ప్రభుత్వం ముందుకెళ్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ విజయవాడ జోన్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు,ఈడా చైర్మన్ పెద్దిపోయిన శివప్రసాద్, ఏలూరు నగర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చోడే వెంకటరత్నం, ప్రధాన కార్యదర్శి రెడ్డి నాగరాజు, కో ఆప్షన్ సభ్యులు ఎస్ఎన్ఆర్ పెదబాబు, డివిజన్ కార్పొరేటర్ కల్వకొల్లు సాంబ,క్లస్టర్ ఇంచార్జ్ గూడవల్లి శ్రీనివాస్, డివిజన్ ఇంచార్జ్ రెడ్డి రామకృష్ణ, బిజెపి నాయకులు నడపన భాస్కరరావు, నడపన వాణి పలువురు ప్రజాప్రతినిధులు, వివిధ పాదాలలో ఉన్న కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# పోలిశెట్టి దంపతులకు సత్కారం



**నర్సాపురం రూరల్, మేజర్ న్యూస్ :** మండలంలోని కొప్పర్రు గ్రామంలో నాగేంద్రస్వామి ఆలయం వద్ద దుర్గా కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేసిన దసరా ఉత్సవాల్లో భాగంగా మహిషాసుర మర్దని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసిన పోలిశెట్టి శ్రీనివాస్ దంపతులు. అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులు వారిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పోలిశెట్టి రంగనాయకులు, సుబ్బలక్ష్మి, మావుళ్ళు, రాజేష్, బన్నీ, దుర్గా తదితరులు పాల్గొన్నారు.

# జీఎస్టీ తగ్గింపుతో ప్రజలకు ఉపశమనం,వ్యాపారానికి ఊపిరి

– ఎమ్మెల్యే నాయకర్ ,టిడిపి ఇన్చార్జ్ రామరాజు



నర్సాపురం,మేజర్‌న్యూస్ : ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తీసుకున్న జీఎస్టీ తగ్గింపు నిర్ణయం ప్రజలకు మేలుకలిగించే చారిత్రాత్మక అడుగు అని ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్, నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్ పొత్తూరి రామరాజు అన్నారు.బుధవారం పట్టణంలోని పలు షాపులలో వ్యాపారులు, ప్రజలతో వారు మాట్లాడారు. జీఎస్టీ తగ్గింపుతో సాధారణ కుటుంబాలకు గణనీయమైన ఉపశమనం లభిస్తుందని, ముఖ్యంగా కూలీలు, రైతులు, చిన్న వ్యాపారులు,మధ్యతరగతి ప్రజల జీవన వ్యయాలు తగ్గుతాయన్నారు. ఇదే సమయంలో వ్యాపార రంగం ఊపిరి తీసుకుంటుందని ఉత్పత్తి ఖర్చులు తగ్గడంతో వస్తువుల ధరలు తగ్గి వినియోగ దారులకు లాభం చేకూరుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మత్స్యకార అభి వృద్ధి సంస్థ కార్పొరేషన్ చైర్మన్ కొల్లు పెద్దిరాజు, జనసేన పట్టణ అధ్యక్షు లు కోటిపల్లి వెంకటేశ్వరరావు, జిల్లా మత్స్యకార అధ్యక్షులు మైల వసంత రావు ,వాతాడి కనకరాజు, దేశనీడి గంగాధర్ ,పట్టణ అధ్యక్షులు ఏఎంసీ చైర్మన్ జక్కం శ్రీమన్నారాయణ, రాష్ట్ర అగ్నికుల క్షత్రియ సాధికార కమిటీ కన్వీనర్ మాజీ ఏఎంసి చైర్మన్ కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్, బందేల రవీంద్ర, గంట కృష్ణ, పోలిశెట్టి నళిని , పోలిశెట్టి సాంబ ,నరసాపురం సొసైటీబ్యాంక్ అధ్యక్షులు అధికారి అనంతరామారావు,31వ వార్డు కౌన్సిలర్ పాలూరి నరసింహారావు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పొన్నాల నాగబాబు,మాజీ మున్సిపల్‌వైస్‌చైర్మన్ భూపతి నరేష్,నరసాపురం పట్టణ ప్రధాన కార్యదర్శి కొప్పాడ ఉమా మహేశ్వరరావు (నరేష్) గునిశెట్టి సత్యనారాయణ,ఉద్దగిరి అచ్చుతరమయ్య, తుమ్మలపల్లి లక్ష్మీనారాయణ, కోరాడ పాపారావు, ఎండీ మౌలాలి ఖాన్,మావూరి ఆనంద్ కుమార్, కటకంశెట్టి పార్థసారధి,నాగిడిరాంబాబు,జక్కంకాశి పాల్గొన్నారు.

# పెన్షన్ల పంపిణీలో దేశంలోనే రాష్ట్రం ప్రథమ స్థానం

– రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాస్



బుట్టాయిగూడెం,మేజర్ న్యూస్: దేశంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అత్య ధిక పెన్షన్లు పంపిణీలో ప్రథమ స్థానంలో ఉందని రాష్ట్ర ట్రైకార్ చైర్మన్, తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ బొరగం శ్రీనివాసులు అన్నారు. మండలంలోని బుసరాజు పల్లి, పైడా వారి గూడెం గ్రామంలో బొరగం శ్రీనివాస్ బుధవారం పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన మాటను నిలబెట్టుకునేలా ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి నెలలోనే ఒకేసారి పెన్షన్లు పెంచి అందజేయడం జరుగుతుందన్నారు. ప్రతినెల 1వ తేదీ ఉదయాన్నే ప్రతి గడపకు వెళ్ళి పెన్షన్లు సొమ్మును పంపిణీ చేస్తున్నామని అన్నారు. ఏరాష్ట్రంలోలేని విధంగా మన రాష్ట్ర ప్రభుత్వం ఇంత పెద్ద మొత్తంలో పెన్షన్లు అందజే యడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి జారం చాందిని,పార్టీ నాయకులుపైడా వసంతరావు,మానికల శ్రీను, మనెల్ని బాలు తదితరులు ఉన్నారు.

## వృద్ధాశ్రమంలో పండ్లు పంపిణీ



నర్సాపురం,మేజర్ న్యూస్: అంతర్జాతీయ వృద్ధుల సంక్షేమ దినోత్సవం సందర్భంగా నర్సాపురం మండల న్యాయ సేవాధి కార సంస్థ ఆధ్వర్యంలో స్థానిక పీచుపలెం రోడ్‌లో ఉన్న బొం దమ్మ వృద్ధాశ్రమంలో వృద్ధులకు నామినేటెడ్ సభ్యులు వై.డి ఫణికర్, ప్యానెల్ లాయర్స్ కె.చిట్టి పద్మజ, కె.శిరీష, బ్రెడ్, పండ్లు అందించారు. బుధవారం జరిగిన ఈకార్యక్రమంలో న్యాయ సేవాదికారసంస్థ ద్వారాఉచిత న్యాయ సహాయం పొందే అవకాశం ఉందన్నారు. ఆశ్రమంలో ఉన్న వృద్ధులందరికి వృద్ధాప్య పింఛన్లు అందుతున్నదీ లేనిదీ అడిగితెలుసుకున్నారు. తమకు ఆస్తి సమస్యలు, పిల్లల నుండి ఏమైనా న్యాయపరమైన సమస్యలు ఎదురైతే నర్సాపురం న్యాయ సేవా సంస్థ ద్వారా ఉచిత న్యాయ సహాయం పొందవచ్చన్నారు. ఆశ్రమం నిర్వాహకులు షేక్ అబ్దుల్ రహీమ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు బాగుంటేనే జిల్లా, రాష్ట్రం, దేశం బాగుంటాయి





తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్ : తాడేపల్లిగూడెం ఎస్వీఆర్ సర్కిల్ నందు బుధవారం సూపర్ జీఎస్టీ – సూపర్ సేవింగ్స్ ప్రచార కార్యక్రమంలో భాగంగా వాణిజ్య పన్నులు, వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వ్యవసాయ పనిముట్లు, యంత్ర పరికరాల ప్రదర్శనను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి,శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్,జిల్లా జాయింట్ కలెక్టర్,జీఎస్టీ నోడల్ అధికారి టి.రాహుల్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. జీఎస్టి తగ్గింపుకు ముందు తర్వాత రైతులకు కలిగిన ఆర్థిక ప్రయోజనాలను అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ జీఎస్టి సవరించిన రేట్లు సెప్టెంబర్ 22 నుండి అమల్లోకి వచ్చాయని,పేద మధ్యతరగతి వర్గాల ప్రజలకు,రైతుల సంక్షేమానికి దోహద పడుతుందన్నారు.జీఎస్టీ స్లాబులు తగ్గింపుతో వివిధ వస్తువులు,సేవల తగ్గడం వలన కలిగే ప్రయోజనాల గురించి లబ్ధిదారుల్లో అవగాహన పెంచడానికి ఒక నెల రోజులు పాటు ప్రచారాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. ఆహార శుద్ధి పరిశ్రమలో తయారుచేసిన, నిలువ చేసిన కూరగాయలు, పండ్లు, గింజలపై 12 శాతం నుంచి 5శాతం వరకు తగ్గిందని, ఆక్వాకల్చర్ , తేనెటీగల పెంపకం, చేపల ఉత్పత్తులపై 12 శాతం నుంచి 5 శాతం శాతంకి జీఎస్టి తగ్గించబడినదని తెలిపారు. శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం జీఎస్టి స్లాబులు తగ్గింపు కారణంగా రాష్ట్ర ప్రభుత్వం కోట్లాది రూపాయల ఆదాయాన్ని కోల్పోయినప్పటికీ రైతులకు, సామాన్య మధ్యతరగతి ప్రజలకు మేలు జరుగుతుందనే ధ్యేయంతో మన ముఖ్యమంత్రి నిర్ణయం తీసుకోవడం జరిగింది అన్నారు. డివిజన్ వాణిజ్య పన్నుల డిప్యూటీ కమిషనర్ కెపి శైలజ శ్రీ,వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ జెడ్.వెంకటేశ్వరరావు, వాణిజ్య పన్నుల శాఖ భీమవరం, తణుకు సర్కిల్స్ జీఎస్టీ అసిస్టెంట్ కమిషనర్లు వి.కేదారేశ్వర రావు, కె.వి.శ్రీనివాసరావు,మున్సిపల్ కమిషనర్ ఏసుబాబు, వ్యవసాయ శాఖ అధికారులు,రైతులు, ఇన్చార్జి తహసీల్దార్ ఎ.కాళీ కృష్ణ,భవన నిర్మాణ శాఖ చైర్మన్ వలవల బాబ్జి, భారతీయ జనతా పార్టీ కన్వీనర్ ఈతకోట తాతాజీ, వర్తనపల్లి కాశి,పుల్లా బాబి, ముత్యాల ఆంజనేయులు,ఆకాశపు స్వామి, అధికారులతో పాటు కూటమి నాయకులు కార్యకర్తలు, పలువురు ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# ట్రాక్టర్ ఢీ కొని మహిళ మృతి



జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్ : శ్రీరామ చంద్ర డైరీకి చెందిన ట్రాక్టర్ ఢీ కొట్టడంతో సాధే పెంటమ్మ (45) అనే మహిళ మృతి చెందింది. ఆమెకు ఇద్దరు ఆడపిల్లలు. సొంత గ్రామం పంగిడిగూడెం జంగారెడ్డిగూడెం శ్రీరామచంద్ర డైరీ నుండి ట్రాక్టర్ పంగిడి గూడెం దగ్గర ఉన్న ఏరియాలో ఉన్న గడ్డి కోసం వెళుతుండగా పంగిడిగూడెం నుండి జంగారెడ్డిగూడెం చందనా బ్రదర్స్‌లో పనిచే స్తున్న సాదే పెంటమ్మ డ్యూటీ నిమిత్తం జంగారెడ్డిగూడెం వస్తున్నది గడ్డి కోసం వెళ్తున్న ట్రాక్టర్ బైక్ మీద వస్తున్న వారిని ఢీ కొట్టడంతో ఆమె అక్కడికి అక్కడే మృతి చెందింది.మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జంగారెడ్డిగూడెం తరలించారు.

## మహంకాళి అమ్మవారిగా వాసవి మాత





తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్ : తాడేపల్లిగూడెం ఏలూరు రోడ్ లో వేంచేసి ఉన్న శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి పంచాయతన క్షేత్రంలో వాసవి మాత మహాకాళి అమ్మవారిగా విశేషాలంకారం లో, ఉత్సవ మూర్తిగా శ్రీ ధాన్యలక్ష్మీగా భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం నుండి విద్యా ఉద్యోగ వివాహ కార్యానుకుల సాధనకై సుమారు వందమంది కన్య లచే కన్య పూజలు నిర్వహించినారు. కుంకుమార్చనలు ప్రతి దివస కళాపములు వైభవంగా నిర్వహిం చారు. మధ్యాహ్నం మహిళలతో లలితా పారాయణం నిర్వహిం చారు. అనంతరం నక్షత్ర జపహోమ ములు అష్టోత్తర శతకమల హోమములు, నీరాజనం మంత్రపుష్పం, చతుర్వేద స్వస్తి దర్బారు సేవ తీర్థ ప్రసాద వినియోగం చేయడం జరిగింది. విశేష కార్యక్రమంలో భాగంగా భైరవ వేషంలో అమ్మవారి స్వరూపం ముగా వీరంగం ఆలయ ప్రదక్షిణ బలిహరణ కుష్మాండబలి కార్యక్రమం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో గౌరవాధ్య క్షులు మారం వెంకటేశ్వరరావు, అధ్యక్షులు కొర్లెపర శ్రీరామచం ద్రమూర్తి, ప్రధాన కార్యదర్శి నున్న బాలత్రిపుర సుందర రావు, కోశాధికారి భోగవిల్లి రమేష్, ఉత్సవ కమిటీ అధ్యక్షులు వబిలిశెట్టి నటరాజు, ఆలయ కార్యదర్శులు ఆలపాటి సత్యనారాయణ, ఆలపాటి కృష్ణకుమార్ పూర్వాధ్యక్షులు పలువురు డైరెక్టర్లు కార్యవర్గ సభ్యులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# వృద్ధులను గౌరవించాలి



ఆగిరిపల్లి,మేజర్ న్యూస్: వృద్ధుల అనుభవం సమాజానికి మార్గదర్శకమనీ, వారికి గౌరవం ఇవ్వడం, ఆదరించడం సమాజ కనీసబాధ్యతని గాడ్సన్ సోషల్ సర్వీస్ సొసైటీ డైరెక్టర్ ,ఏలూరు జిల్లా ఉత్తమ సంఘ సేవా అవార్డు గ్రహీత కోలేటి పాల్ రమేష్ అన్నారు. మండలం లోని పోతావరప్పాడు ఆదరణ వృద్ధుల ఆశ్రమంలో బుధవారం ప్రపంచ వృద్ధుల దినోత్సవ సందర్భంగా జరిగిన కార్యక్రమం లో ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి పిలుపు మేరకు సుమారు 100 మంది వృద్ధులకు ఉచిత నేత్ర పరీక్షలు, వైద్య పరీక్షలు నిర్వహించామన్నారు. వృద్ధుల కు నూతన వస్త్రాలు బహుకరించి, సమాజ సేవలో సహాయపడిన పలువురు వృద్ధులను ఈ సందర్భముగా సన్మానించారు. వృద్ధులకు ప్రత్యేక ఆహ్లాదకరమైన ప్రేమ విందు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు సంఘ సేవకులు,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికలకు సై అంటున్న నాయకులు








**– మంత్రి ప్రకటనతో ఆశావాహుల్లో ఉత్సాహం**
**– ప్రాధాన్యత సంతరించుకుంటున్న కులం,ధనం**
**– 2027లో పుష్కరాలు ప్రాధాన్యతతో రంగంలోకి**

**నరసాపురం,మేజర్ న్యూస్:** త్వరలోనే మున్సిపల్ ఎన్నికలు నిర్వహిస్తామని ఆ శాఖ మంత్రి నారాయణ చేసిన ప్రకటనతో మున్సిపల్ ఎన్నికల బరిలో నిలిచేందుకు సిద్ధమవుతున్న నాయకుల్లో ఆనందోత్సాహాలు నెలకొన్నాయి. ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన తతంగం అధికార యంత్రాంగం ఒకపక్క సిద్ధమవుతుండగా మరోపక్క రాజకీయ పార్టీలు ఆయా మున్సిపాలిటీలను కైవసం చేసుకునేందుకు వ్యూహ, ప్రతి వ్యూహాలలో నిమగ్నమవుతున్నారు. విభజన పశ్చిమగోదావరి జిల్లాలో నరసాపురం, పాలకొల్లు,భీమవరం,తాడేపల్లిగూడెం,తణుకు మునిసిపాలిటీలు ఉన్నాయి. వివిధ కారణాలతో గడచిన ఎన్నికలలో ఒక్క నరసాపురం మినహా మిగతా అన్నిచోట్ల ఎన్నికలు జరగలేదు. నరసాపురం మున్సిపాలిటీని అప్పట్లో వైయస్సార్ కాంగ్రెస్‌పార్టీ కైవసం చేసుకుంది.చైర్‌పర్సన్‌గా బర్రె శ్రీ వెంకట రమణ ప్రస్తుతం వ్యవహరిస్తున్నారు.31వార్డులకు నాలుగు వార్డులలో జనసేన,ఒక్క వార్డులో టిడిపి నుండి పాలూరి బాబ్జి, ఒక వార్డు నుండి స్వతంత్ర అభ్యర్థిగా కోటిపల్లి సురేష్ లు ఎన్నికైన విషయం తెలిసిందే. ఈసారి ఎన్నికల్లో పోటీ చేసేందుకు అనేకమంది నాయకులు ఉత్సాహం చూపుతున్నారు. 2027లో గోదావరిపుష్కరాల నిర్వహణ కారణంగా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అధికనిధులు మున్సిపాలిటీ అభివృద్ధికి కేటాయించనున్న నేపథ్యంలో ఆసమయంలో మునిసిపల్ ప్రజాప్రతినిధులుగా పనిచేస్తే తమ పేరుచిరస్థాయిగా నిలుస్తుంది అనే యోచనలో చాలామంది నేతలుఉత్సాహపడుతున్నారు.నరసాపురం మున్సిపాలిటీ జనరల్‌కు కేటాయిస్తారనే ప్రచారం ముమ్మరంగా జరుగుతుంది.ఈ నేపథ్యంలో మునిసిపల్ చైర్మన్‌బరిలో నిలిచేందుకు నాయకులు పోలిశెట్టి శ్రీనివాస్,కోటిపల్లి సురేష్,కొత్తపల్లి నాని,కోటిపల్లి వెంకటేశ్వరరావు,పడాల సురేష్,పులపర్తివెంకటేశ్వరరావు, మేకలసతీష్, డాక్టర్ కొప్పర్తి నరేంద్ర తదితరులు ఉత్సాహం చూపుతున్నట్లు వారి అనుచరులు చెబుతున్నారు. జనరల్ మహిళ అయితే కోటిపల్లి పద్మ, పడాల మహాలక్ష్మిలు బరిలో ఉండవచ్చును అంటున్నారు.పొత్తులో భాగంగా ఏపార్టీ ఎక్కడినుండి తమ అభ్యర్థిని బరిలో నిలుపుతుంది, రిజర్వేషన్ ఏమిటి తదితర విషయాలు తేలాలి అంటే మరికొద్ది రోజులు వేచి చూడాల్సిందే.



# మహిషాసురుమర్దినిగా కుంకుళ్ళమ్మ దర్శనం

**ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్:** తెలుగు రాష్ట్రాలలో ప్రముఖ పుణ్యక్షేత్రమైన చిన్న వెంకన్న ఆలయానికి ఉప ఆలయమైన కుంకుళ్ళమ్మ వారి ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనముగా జరుగుతున్నాయి. బుధవారం ఉదయ కుంకుళ్ళమ్మ వారు మహిషాసుర మర్దినిగా భక్తులకు దర్శనమిస్తున్నారు. అష్టభుజాలతో సింహ వాహనంపై అమ్మవారు కొలువు తీరారు.అలంకారంలో అమ్మవారిని దర్శించు కోవడానికి భక్తులు పోటెత్తారు.ఉదయం ఆలయ యాగశాలలో పండితులు చండీ హోమము నిర్వహించారు. అమ్మవారికి విశేష కుంకుమార్చనలు చేసి భక్తులకు దర్శన భాగ్యాన్ని కల్పించారు. అనంతరం తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.

# జిఎస్టి తగ్గింపు ద్వారా ప్రజలకు రూ.8 వేల కోట్ల ప్రయోజనం




**– సూపర్ జిఎస్టి, సూపర్ సేవింగ్స్ ద్వారా రైతులకు లాభసాటి వ్యవసాయం**
**– ర్యాలీలో స్వయంగా ట్రాక్టరు నడిపిన మంత్రి పార్థసారథి**

**ఆగిరిపల్లి,మేజర్ న్యూస్ :** ఆగిరిపల్లి మండలం అడవినెక్కలం – బుద్ధగూడెం కాలనీ నుండి బుధవారం జిఎస్టి తగ్గింపుతో వ్యవసాయ రంగంలో చేకూరిన ప్రయోజనాన్ని అవగాహన కల్పించేందుకు ఏర్పాటు చేసిన సుమారు 70 ట్రాక్టర్లు ర్యాలీ ప్రారంభించి, స్వయంగా ట్రాక్టరు నడిపిన రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథి,జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి అదే ట్రాక్టరుపై కూర్చుని రైతులకు, ప్రజలకు అవగాహన, స్ఫూర్తిని కలిగించారు.ఈ ర్యాలీ గ్రామ సచివాలయం వరకు చేరింది. అనంతరం సచివాలయం వద్ద జిఎస్టి తగ్గింపుతో కలిగే ప్రయోజనాలపై ట్రాక్టర్లు, వ్యవసాయ వివిధ రకాలు పరికరాలు, ఫోటో ఎగ్జిబిషన్ మంత్రి కొలుసు పార్థసారథి, జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి పరిశీలించి, రైతులకు, ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ సూపర్ జిఎస్టి – సూపర్ సేవింగ్స్ అవగాహన కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ రంగంలో చేకూరిన ప్రయోజనాలపై అవగాహన కలిగించేందుకు పెద్ద ఎత్తున ట్రాక్టర్ల ర్యాలీని, ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశామన్నారు. చంద్రబాబు విజన్ 2020 అంటే కొంతమంది హేళన చేశారని, ఇదే స్ఫూర్తి గొప్ప మలుపు తిప్పబోతుందని అన్నారు. జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ సూపర్ జిఎస్టి – సూపర్ సేవింగ్స్ తో రైతులు, ప్రజలు కొనుగోలు చేసిన వస్తువుల్లో ధరలు తగ్గి కుటుంబానికి మరికొంత ఆదాయం పెరుగుతుందని అన్నారు. జిఎస్టి ద్వారా రేట్లు ఏ మేరకు తగ్గాయో ఫోటో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేశామని, 30 రోజులపాటు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని రైతులు ప్రజలు మరింత అవగాహన పెంపొందించుకుని జీఎస్టీ ఫలాలు అందుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టరు బొల్లిపల్లి వినూత్న, జిల్లా వ్యవసాయ జెడి షేక్ హబీబ్ భాషా, జిల్లా పరిషత్తు సిఇవో యం.శ్రీహరి, యంపిడివో బి.భార్గవి, డిప్యూటీ తహశీల్దారు జి.పవన్ కుమార్, వివిధ శాఖల అధికారులు, సచివాలయ ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, రైతులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## పెన్షన్‌లు అందజేసిన ఎమ్మెల్యే రోషన్ కుమార్



**జంగారెడ్డిగూడెం,మేజర్‌న్యూస్:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఎన్.డి.ఎ కూటమి ప్రభుత్వ ప్రజా సంక్షేమంతో పాటు అభివృద్దే ధ్యేయంగా పని చేస్తోందని ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ అన్నారు. పురపాలక సంఘం పరిధిలోని ఏడవ వార్డులో బుధవారం లబ్ధిదారులకు వివిధ పెన్షన్ల పంపిణీ కార్యక్రమం జరిగింది.ముఖ్య అతిధిగా పాల్గొన ఎమ్మెల్యే రోషన్ కుమార్ పెన్షన్ పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ 4853మందికి రూ.2.15కోట్లు పంపిణీ జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ టిడిపి అధ్యక్షులు కొండ్రెడ్డి కిషోర్,కమిషనర్ కె.వెంకటరమణ,కూటమి నాయకులు రావూరి కృష్ణ,పరిమిసత్తిపండు,పెనుమర్తిరామ్‌కుమార్,వలవల తాతాజీ, దాసరి శేషు, గుమ్మడి ప్రసాద్, పోల్నాటి బాబ్జి,షేక్ యాకూబ్, తదితరులు పాల్గొన్నారు. అన్ని వార్డులలో కూటమి నాయకులు పెన్షన్ పంపిణీ చేశారు.

## వైసిపి నేతకు ప్రముఖుల పరామర్శ



**కొయ్యలగూడెం రూరల్,మేజర్ న్యూస్** ఇటీవల అనారోగ్యానికి గురైన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మదన గోపాల స్వామి గుడి చైర్మన్ మద్దు గోపికృష్ణను రాష్ట్ర నాయకులు జెట్టి గురునాధరావు మాజీ ఎమ్మెల్యే తెల్లం బాలరాజు ప్రముఖులు ఇంటి వద్దకు వెళ్లే పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.గుర్నాథ్ రావు మాట్లాడుతూ కార్యకర్తలకు వైయస్సార్ పార్టీ అండగా ఉండి అన్ని విధాలుగా సహాయ సహకారాలను అందజేస్తుందని అన్నారు. ప్రతి కార్యకర్త మనోధైర్యంతో ఉండి పార్టీ బలోపేతానికి కృషి చెయ్యాలని సూచించారు. రానున్న ఎన్నికల్లో మరల జగనన్నను ముఖ్యమంత్రిని చేయడమే లక్ష్యంగా పనిచేయాలని తెల్లం బాలరాజు అన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అసత్య ఆరోపణలను ఖండించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైస్ ప్రెసిడెంట్ మంతెన సోమరాజు,ఎంపీపీ గంజిమల రామారావు,గంట శ్రీను,వైస్ సర్పంచ్ సంకుకొండ, ఎస్సీ సెల్ నాయకులు ఏలేటి చంద్రం,పూలపల్లి రవి,పలువురు పాల్గొన్నారు.

## రూ.59 లక్షల ప్యాకేజీతో బిటెక్ విద్యార్థినికి గూగుల్‌లో ఉద్యోగం



**ముదినేపల్లి ,మేజర్ న్యూస్ :** ఆన్ లైన్ ఇంటర్వ్యూ ద్వారా గూగుల్లో 59 లక్షల ప్యాకేజీతో ఉద్యోగాన్ని పొందిన విద్యార్థిని రేణుక గంగకు అభినందనలు వెల్లువ కొనసాగుతోంది. ముదినేపల్లి మండలం వడాలి గ్రామానికి చెందిన సత్యనారాయణ పద్మావతి దంపతుల కుమార్తె దేవకోటి రేణుక గంగ గూగుల్ సాఫ్ట్వేర్ సంస్థలో ఏడాదికి రూ 59 లక్షలు ప్యాకేజీతో మంచి జాక్ పాట్ కొట్టింది. రేణుక బిటెక్ ఐటి బ్రాంచ్ నాలుగవ సంవత్సరంలో ఉండగానే సాఫ్ట్వేర్ ఇంజనీర్ ఉద్యోగానికి ఎంపికైంది. ఇటీవల నిర్వహించిన క్యాంపస్ సెలక్షన్లో గూగుల్ యాజమాన్యం నుండి ఆర్డర్‌ను రేణుక అందుకుంది. వడాలి ప్రాథమిక పాఠశాలలో ఐదవ తరగతి వరకు నవోదయ పాఠశాలలో 6 నుండి 10 వరకు చదువుకుని భీమవరం విష్ణు కళాశాలలో ఇంజనీరింగ్ బీటెక్ ఫైనల్ ఇయర్ చదువుతోంది. గూగుల్ సంస్థ క్యాంపస్ ద్వారా ఉద్యోగాల భర్తీకి సంస్థ చేపట్టిన ఇంటర్వ్యూలకు దరఖాస్తు చేసుకుంది. గూగుల్ ప్లే స్టోర్ పై తనకు అప్పగించిన ప్రాజెక్టు రేణుక పూర్తి చేసింది. తండ్రి సత్యనారాయణ ఆర్టీసీలో కండక్టర్ గా పనిచేస్తున్నారు.

# మహిళ ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబానికి సౌఖ్యం





## - జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి

**ఏలూరు,మేజర్‌న్యూస్:**మహిళఆరోగ్యవంతంగాఉన్నప్పుడే కుటుంబ మంతా ఆరోగ్యవంతంగా ఉంటుందని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి చెప్పారు. 'స్వస్త్ నారీ సశక్త్ అభియాన్' కార్యక్రమంలో భాగంగా వైద్య ఆరోగ్య శాఖ స్థానిక కలెక్టరేట్లోని గోదావరి సమావేశపు హాలు వద్ద గల వెయిటింగ్ హాలులో బుధవారం నిర్వహించిన వైద్య శిబిరాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వైద్య శిబిరంలో బిపి, డయాబిటిక్ పరీక్షలు చేయించుకున్నారు.అక్కడ వైద్యపరీక్షలు చేయించు కుంటున్న వారిని వారి వివరాలను, చేయించుకున్న వైద్య పరీక్షలు, సిబ్బంది సేవలనుఅడిగి తెలుసుకున్నారు.వెట్రిసెల్వి మాట్లాడుతూ కుటు ంబంలో మహిళ ఆరోగ్యవంతంగా ఉన్నపుడే కుటుంబాన్ని సమర్దవం తంగా నిర్వహిస్తుందని, తద్వారా ఆ కుటుంబం అన్ని విధాలా అభివృద్ధి సాధిస్తుందన్నారు. కేన్సర్‌వంటి రోగాలు ప్రారంభంలో ఎటువంటి లక్షణాలు లేకుండా ఉంటాయన్నారు.వైద్య పరీక్షలలోనే దీర్ఘకాలిక రోగాలు బయటపడతాయని, అప్పటికే వ్యాధి తీవ్రత పెరిగి ప్రాణాంతకం అవుతుందన్నారు.వ్యాధులను ముందుగానే గుర్తిస్తే నియంత్రణకు అవకాశం ఉంటుందని,అందుకే ప్రతీ 6 నెలలు లేదా సంవత్సరానికి ఒక్కసారైనా వైద్య పరీక్షలు చేయించు కోవాలన్నారు. ఈ సందర్భంగా జిల్లాలో వివిధ శాఖలలో పనిచేస్తున్న మహిళా సిబ్బందికి వైద్య పరీక్షల నిర్వహణకు గాను ప్రత్యేకంగా వైద్య శిబిరం ఏర్పాటు చేసినందుకు ఏపి ఎన్జీఓస్ అసోసియేషన్ ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా అధ్యక్షులు చోడగిరి శ్రీనివాస్, కార్యదర్శి నెరుసు రామారావు, ఎన్జీఓస్ అసోసియేషన్ ప్రతినిధులు జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వికి పుష్పగుచ్ఛాన్ని అందించి కృత్ణతలు తెలిపారు. ఈ సందర్భంగా రక్తదాన శిబిరాన్ని, వైద్య పరీక్షల వాహనాలను,ప్రచారరథాన్నికలెక్టర్ పరిశీలిం చారు. ఈకార్యక్రమంలో డిఎంహెచ్ఓ డా.పి.జె.అమృతం, డిసిహెచ్ ఎస్ డా.పాల్ సతీష్, వైద్యాధికారులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఎంపీడీవోగా శ్రీనివాస్ బాధ్యతల స్వీకారం



కామవరపుకోట, **మేజర్‌న్యూస్ :** కామవరపుకోట మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా బి.శ్రీనివాస్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు.

ఎంపీడీవో కార్యాలయం సిబ్బంది ఆయనకు స్వాగతం పలికి మండలంలోని విషయాలను విశదీకరించారు.




# దేవాలయాలను దర్శించుకున్న ఎమ్మెల్యే రోషన్ కుమార్



జంగారెడ్డిగూడెం, మేజర్ న్యూస్: జంగారెడ్డి గూడెంలోని పలు.దేవాలయాల్లో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా బుధవారం అమ్మవారు పలు అలంకరణలతో భక్తులకు దర్శనం ఇచ్చారు. ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ శ్రీ గంగానమ్మ అమ్మవారు,శ్రీ నూకాలమ్మ అమ్మవారు,శ్రీ వాసవి కన్యక పరమేశ్వరి అమ్మవారు, శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి ఆలయం దుర్గమ్మ తల్లి ఆలయం లను దర్శించుకుని పూజా కార్యక్రమాల్లోపాల్గొన్నారు.

ఎమ్మెల్యేను ఆలయాల కమిటీలు, నిర్వహకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి సత్కరించారు.ఈ కార్యక్రమాల్లో పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు.

## టిడిపి నేత నాయుడుకు దసరా ఉత్సవాల ఆహ్వానం



**నరసాపురం,మేజర్‌న్యూస్ :** పట్టణంలోని 7వ వార్డులో వేంచేసియున్న శ్రీ శ్రీ శ్రీ శ్రీ పుంతల ముసలమ్మ అమ్మవారి దసరా మహోత్సవములకు హాజరు కావాల్సిందిగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ కొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడుకు ఆలయ కమిటీ ఆహ్వాన పత్రిక అందించింది. బుధవారం నాయుడు నివాసంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు కోటిపల్లి శ్రీరాంబాబు, గుగ్గిలపు బుచ్చిబాబులు ఈ ఆహ్వానాన్ని అందించారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసీ చైర్మన్ కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్ తదితరులు పాల్గొన్నారు.





# ప్రతి ఒక్కరికి జీఎస్టీ ఫలాలు అందాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

**- ఆలమూరులో రూ.20 లక్షలతో కమ్యూనిటీ హాల్‌కు శంకుస్థాపన**
**- ఎమ్మెల్యే పితాని సత్య నారాయణ**



**పెనుమంట్ర,మేజర్‌న్యూస్ :** జీఎస్టీ ఫలాలు ప్రతి ఇంటికి అందించాలన్నదే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వం ఉద్దేశమని మాజీ మంత్రి ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ అన్నారు. మంగళవారం ఉదయం పెనుమంట్ర మండలం ఆలమూరులో 20 లక్షల వ్యయంతో నిర్మించిన వెలమ, శెట్టిబలజ కమ్యూనిటీ హాల్ కు శంకుస్థాపన నిర్వహించారు. జిల్లా పరిషత్ చైర్మన్ గంటా పద్మశ్రీ ప్రసాదరావు భూ పూజ చేసి శంకుస్థాపన చేశారు. కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు డబల్ ఇంజన్ సర్కార్ వేగంగా అభివృద్ధి సంక్షేమాన్ని నిర్వహిస్తున్నా యని అన్నారు.శెట్టిబలిజ రామాలయంలో మాజీమంత్రి ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ జడ్పీ చైర్మన్ గంటా పద్మశ్రీ ప్రసాదరావు పూజలు నిర్వహించారు.వేద పండితులు ఆశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మేడప రెడ్డి వెంకటరమణ, ఎంపీటీసీ పలివెల ఆశాలత ప్రేమ్ కుమార్, టిడిపి నాయకులు కడలి ఏడుకొండలు, నూర్ సాహెబ్ దూదేకుల రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్ షేక్ సయ్యద్ అలీ జిన్నా, మండల పార్టీ అధ్యక్షులు వెలగల బుల్లి రామిరెడ్డి, టిడిపి మండల కార్యదర్శి గూడూరి మురళి, జనసేన మండల అధ్యక్షులు కొయ్య కార్తీక్, మండల సమైక్య అధ్యక్షురాలు వెంకటలక్ష్మి, నీటిసంఘం అధ్యక్షులు ఇందుకూరి నరసింహా రాజు, కర్రి అయ్యప్ప రెడ్డి, తేతల రామారెడ్డి, గుర్రి పరమేశ్వర రావు, సూర్రెడ్డి దుర్గాప్రసాద్ కూటమి నాయకులు, మండల గ్రామస్థాయి అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# చిన్న వెంకన్న శేషాచల కొండపై బ్రహ్మోత్సవాలు

**– నేటి నుంచి తిరు కళ్యాణోత్సవాలు**
**– 6వ తేదీ రాత్రి శ్రీవారి కల్యాణం – 7న రథోత్సవం**



**ద్వారకా తిరుమల,మేనేజర్ న్యుస్:** అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుని ఆశ్వయుజ మాస దివ్య బ్రహ్మోత్సవాలు నేటి నుంచి 9వ తేదీ వరకు అత్యంత వైభవముగా నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈ ఓ ఎన్ వి ఎస్ ఎన్ మూర్తి తెలిపారు.రాష్ట్రంలోనే ప్రముఖ దేవాలయాల్లో ఒకటిగా ప్రఖ్యాతి గాంచిన చిన్న వెంకన్న ఆలయం నిత్యం వేలాది మంది భక్తులు స్వామివారిని దర్శించి తరిస్తున్నారు.భక్తులు తగ్గినట్లుగా ఆలయ దిన దినాభివృద్ధి చెందుతుంది. వైఖానస ఆగమం అనుసరించి దీక్షతో స్వామి వారి కళ్యాణ మహోత్సవాలు అత్యంత వైభవంగా రెండుసార్లు ఇక్కడ జరగటం సాంప్రదాయంగా వస్తుంది. ఈ క్రమంలోనే అక్టోబర్ 2వ తేదీ నుంచి 9వ తేదీ వరకు స్వామి వారి ఆశ్వీజ మాస కళ్యాణ మహోత్సవములు జరుగనున్నాయి. ఉత్సవాలు జరిగేదిలా అక్టోబర్ 2న ఉదయం ఏడు గంటలకు నుంచి శ్రీవారిని పెండ్లి కుమారునిగా అమ్మవారిని పెళ్లి కుమార్తె చేయడంతో ఉత్సవాలకు శ్రీకారం పడతారు.ఈ రోజు రాత్రి 7 గంటల నుంచి గజవాహనం శ్రీవారి చిరు వీధి సేవ 3న రాత్రి 7గంటలనుంచి అంకురార్పణ, రిత్విగ్వరణ, అనంతరం బ్రహ్మోత్సవాలు దీక్షను లక్షలకు సర్వాది దేవతలను ఆహ్వానించే క్రమంలో ధ్వజారోహణం నిర్వహిస్తారు. రాత్రి 8 గంటల నుంచి హంసవాహనంపై శ్రీవారువిధి సేవ 4న ఉదయం 7లో నుంచి సూర్యప్రభ వాహనంపై రాత్రి ఏడు గంటల నుంచి చంద్రప్రభ వాహనంపై స్వామివారి గ్రామోత్సవం. 5న ఉదయం 7 గంటల నుంచి హనుమాన్ వాహనంపై శ్రీవారి తిరువీధి సేవ అ బ్రహ్మోత్సవాల్లో కీలక ఘట్టమైన ఎదుర్కోలు ఉత్సవం రాత్రి 7 గంటలకు జరుగుతుంది రాత్రి 8:30 గంటల నుంచి వెండి శేషవాహనంపై శ్రీవారి తిరువీధి సేవ. 6న రాత్రి 9 గంటల నుంచి శ్రీ స్వామి వారి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం ఉభయ దేవేరులతో వెండి గరుడవాహనంపై గ్రామోత్సవం అదే రోజు రాత్రి 7 గంటల నుంచి సింహ వాహనంపై క్షేత్ర వీధి ఊరేగుతారు. 7 రాత్రి 7 గంటల నుంచి శ్రీ స్వామివారి రథోత్సవం క్షేత్ర పురవీధుల్లో నేత్రపర్వంగా జరుగనుంది. 8న ఉదయం 10:30 గంటల నుంచి చక్ర వారి అపభృదోత్సవము.ఉత్సవం మధ్యాహ్నం 3 గంటల నుంచి వేద సదస్సు.

రాత్రి 7 గంటల నుంచి పూర్ణాహుతి మౌన బల్లి ద్వజావరోహణ.రాత్రి 8 గంటల నుంచి అశ్వ వాహనంపై స్వామివారి గ్రామోత్సవం 9న ఉదయం 9గంటలకు నుంచి చూర్ణోత్సవం వసంతోత్సవ వేడుకలు జరుగుతాయి. అలాగే రాత్రి 7 గంటల నుంచి ద్వాదశ కోవెల ప్రదక్షిణలు శ్రీపుష్పయాగం పవళింపుసేవ కార్యక్రమాలతో బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి. అక్టోబర్ 2వ తేదీ నుంచి 9వ తేదీ వరకు శ్రీస్వామివారి ఆశ్వీజ మాస తిరు కళ్యాణ మహోత్సవములు నిర్వహించు కారణంగా శ్రీ స్వామివారి నిత్యార్జిత కళ్యాణములు, ఆర్జిత సేవలు జరుపబడవు కావున భక్తులు గమనించగలరు.

# అర్హులైన దివ్యాంగులకు వీల్ చైర్స్ అందించాలి

**ఏలూరు,మేజర్ న్యూస్:** జిల్లాలో అర్హులైన దివ్యాంగులకు వీల్ చైర్స్ అందించాలని జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధులు సంక్షేమ శాఖ ఏడి రామ్ కుమార్‌ని ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ గోదావరి సమావేశ హాలువద్దబుధవారంవిభిన్న ప్రతిభావంతులకు వీల్ చైర్స్,చేతి కర్రలను కలెక్టర్అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ అందించిన 15 వీల్ చైర్స్‌ను ఏలూరు విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధులు సంక్షేమ శాఖ ఏలూరు అసిస్టెంట్ డైరెక్టర్ రామ్ కుమార్ కు అందించడం జరిగిందని,ఈవీల్ చైర్‌లను అవసరమైన వయోవృద్ధులు మరియు విభిన్న ప్రతిభవంతులకు అందజేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ సొసైటీకి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ డాక్టర్ ఎంబిఎస్‌వి ప్రసాద్, వైస్ చైర్మన్ జె. సత్యనారాయణ రాజు, ట్రెజరర్ ఎన్.బ్రహ్మానందం, కార్యదర్శి బి.బెన్నీ, కమిటీ సభ్యులు



ఏ.నాగేశ్వరరావు,ఎం.చంద్రశేఖర్,ఎంవివిఎస్ నాగేశ్వరరావు, ఎం.అజయ్ బాబు, కోఆర్డినేటర్ వి.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# హరితా దేవిగా శ్రీవిశ్వదుర్గేశ్వరి అమ్మవారు





**తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్ :** తాడేపల్లిగూడెం 17వ వార్డులోని విశ్వదుర్గేశ్వరి సమేత ఆనంద్ ఈశ్వర స్వామి ఆలయంలో 32వ శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి తాడేపల్లిగూడెం పట్టణ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గొర్రెల శ్రీధర్ ఆధ్వర్యంలో విశ్వదుర్గేశ్వరి అమ్మవారిని హరితా దేవిగా అలంకరించారు. ఆలయ ప్రాంగణాన్ని మొత్తం ఒక వనంలా, అటవీ ప్రాంతంల ఆలయం మొత్తం కూడా చాలా బాగా ఒక వనంలా తీర్చిదిద్ది అమ్మవారిని ఆ వనంలో దర్శించుకునేలా అద్భుతంగా అలంకరించారు. పాముల పుట్ట,



అమ్మవారి ఉగ్రరూప విగ్రహం, వెంకటేశ్వర స్వామి, రాధాకృష్ణుల విగ్రహాలు, సన్నాయి మేళాల విగ్రహాలు పెట్టారు. ఒక వనంలో ఉండేటటువంటి జంతువులు పులులు, కోతులు, ఆవుల ప్రతిరూపాల విగ్రహాలతో ఏర్పాటు చేశారు. లక్ష కుంకుమార్చనలు, లలిత సహస్రనామ పారాయణంకార్యక్రమాలు నిర్వహించారు. సుమారు 500 మంది కలశాల చేత బోని కాలువలో స్నానమాచరించి నదీ జలం తీసుకుని వెళ్లి అమ్మవారికి సుమారు 3 గంటల పాటు అభిషేకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సుమారు 1000 మంది భక్తులు పాల్గొన్నారు. అమ్మవారి నామ గోషలతో ఆలయ ప్రాంగణం మారు మోగింది.

# స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ కళాశాలలో ఐదు రోజుల ఎఫ్‌డిపి కార్యక్రమం



**నరసాపురం రూరల్,మేజర్‌న్యూస్ :** మండలంలోని సీతారాంపురంలో గల స్వర్ణాంధ్ర ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ కళాశాలలో ఐక్యూఏసి ఆధ్వర్యంలో ఇన్స్ట్రక్షనల్ డిజైన్ అండ్ డెలివరీ సిస్టం పై ఐదు రోజుల ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రాం (ఎఫ్‌డిపి) నిర్వహించారు. ఈ కార్యక్రమం సెప్టెంబర్ 27 నుండి బుధవారం వరకు జరిగింది.ఈ శిక్షణా కార్యక్రమంలో కళాశాలకు చెందినవివిధ విభాగాల అధ్యాపకులు30 మంది పాల్గొన్నారు. ప్రధాన వనరుల వ్యక్తిగా ప్రొఫెసర్ సి.ఆర్.నాగేంద్ర రావు ఎన్ఐటిటిఆర్ పాల్గొని,ఇన్‌స్ట్రక్షనల్ డిజైన్,బోధనా పద్ధతులు, డెలివరీ సిస్టమ్స్‌పై అవగాహన కల్పించారు.విద్యాసంస్థల చైర్మన్ కె.వి.సత్యనారాయణ, ట్రెజరర్ కె.వెంకటేశ్వర స్వామి,డైరెక్టర్ అడాల శ్రీహరి ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ, అధ్యాపకుల నైపుణ్యాభివృద్ధికి ఈ తరహా శిక్షణా కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు.కళాశాల ప్రిన్సిపల్ డా.ఎస్.సురేష్ కుమార్ అధ్యక్షత వహించారు. కళాశాల ఐ క్యూ ఏ సి కోఆర్డినేటర్ అండ్ వైస్ ప్రిన్సిపల్ ఏ.గోపిచంద్ ఈ కార్యక్రమాన్ని సమన్వయం చేశారు. పాల్గొన్న అధ్యాపకులకు సర్టిఫికేట్లు ప్రదానం చేశారు.

## వడాలిలో ఘనంగా వృద్ధుల దినోత్సవం



**ముదినేపల్లి ,మేజర్ న్యూస్ :** ప్రపంచ వృద్ధుల దినోత్సవాన్ని ముదినేపల్లి మండలం వడాలిలో ఘనంగా నిర్వహించారు.గ్రామ సచివాలయంలో టిడిపి నియోజకవర్గ కన్వీనర్ వీరమల్లు నరసింహారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ తల్లిదండ్రులు వృద్ధాప్య దినాల్లో పిల్లలు వారికి ఏ లోటు లేకుండా ప్రేమతో సహాయకరంగా ఉండి ఆదరించాలన్నారు. వృద్ధాప్యంలో వారిని అనాథలుగా విడిచి పెట్టకూడదని కష్ట కాలంలో వారికి సహాయం సహకారాలు అందించి గౌరవించాలన్నారు.ఈ కార్యక్రమంలో వృద్ధులు నక్క అప్పారావు,అనగాని నానిలను శాలువా పూదండలతో సత్కరించారు.డిప్యూటీ ఎంపీడీవో బి అశోక్ , పంచాయతీ కార్యదర్శి వై శ్యాంసుందర్ ,కట్ట రామయ్య ,చిలకలపల్లి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## తగ్గిన జీఎస్టీతో వ్యవసాయ రంగాలకు ఎంతో ప్రయోజనం

**– వ్యవసాయ శాఖ ఏడిఏ జి వెంకటమణి**





**ముదినేపల్లి ,మేజర్ న్యూస్ :** తగ్గిన జిఎస్టితో వ్యవసాయ అనుబంధ రంగాల రైతులకు విరివిగా ప్రయోజనం చేకూరుతుందని వ్యవసాయ శాఖ ఏడిఏ జి వెంకటమణి అన్నారు. మండల పరిషత్ ప్రాంగణంలో వ్యవసాయ శాఖ సబ్సిడీపై అందించిన వ్యవసాయ యంత్ర పరికరాలు , డ్రోన్ల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారి బి వేణుమాధవ్ ఈనెల 22 నుండి జీఎస్టీ 2.0 అమల్లోకి వచ్చిందని దీని ద్వారా ఏ విధమైన లబ్ధి చేకూరుతుందో వివరించారు. మండల పరిషత్ కార్యాలయం నుండి గురజ రోడ్డు సెంటర్ వరకు జరిగిన ట్రాక్టర్ ర్యాలీలో టిడిపి నియోజకవర్గ కన్వీనర్ వీరమల్లు నరసింహారావు, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి కోటప్రోలు కృష్ణ , మండల పార్టీ అధ్యక్షులు చల్లగుళ్ల శోభనాద్రి చౌదరి, రైతు సంఘ నాయకులు చలసాని జగన్మోహన్రావు , పోసిన పాండురంగారావు , ఎంపీడీవో వై రామకృష్ణ , డిప్యూటీ ఎంపీడీవో బి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# వృద్ధులు మనజాతి సంపద

– డైమండ్స్ లయన్స్ సీనియర్ సిటిజన్స్ డే

**తాడేపల్లిగూడెం,మేజర్‌న్యూస్ :** వృద్ధులు మనజాతి సంపద అని వారిని సంరక్షణ కుటుంబసభ్యులుకే కాక సమాజానికి కూడా అవసరం అని పలువురు వక్తలు అన్నారు. డైమండ్స్ లయన్స్ క్లబ్ అడ్మినిస్ట్రేటర్ లయన్ పేరిచర్ల మురళీ కృష్ణంరాజు అధ్యక్షతన ఆర్ అండ్ బి గ్రౌండ్స్ వాకర్స్ అసోసియేషన్ లో సీనియర్ సిటిజన్స్ కు సైకిల్, నడక, షెటిల్, పోటీలు నిర్వహించారు. రీజయన్ ఛైర్ పర్సన్ జోన్ ఛైర్ పర్సన్ సుంకర శ్రీనివాస్,లయన్ షేక్ బాజిలు ప్రారంభించారు. వాకర్స్ క్లబ్ కార్యదర్శి మానేపల్లి కిరణ్ కుమార్ సభా కార్యక్రమం నిర్వహించారు. విశ్రాంత ఉపాధ్యాయఅధికారి గాజుల మురళీకృష్ణ, ఆయుర్వేద వైద్యులు కంచర్ల లక్ష్మి నరసింహలు న్యాయనిర్ణీతలుగా వ్యవహారించారు.సైకిల్ పోటీలు విజేత లయన్ సాయి,సత్యనారాయణ రాజు నడకపోటీలు విజేత లయన్ అపర్ణప్రసాద్,మురళీకృష్ణల డైమండ్స్ లయన్స్ క్లబ్‌లో సీనియర్ సిటిజన్ యర్రా ఆంజనేయ స్వామి, జామి సత్యనారాయణలు వాకర్స్ రెడ్డిసత్య నారాయణ, యెలిశెట్టి ప్రసాద్ లను సన్మానించారు. లయన్ పేరిచర్ల



మురళీ కృష్ణంరాజు మాట్లాడుతూ వృద్ధాప్యంలో శరీరక మానసిక క్షీనత ఉంటుందని వారిలో మానసిక ధైర్యం నింపేందుకు ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. వాకర్స్ క్లబ్ సెక్రెటరీ మానేపల్లి కిరణ్ కుమార్ లయన్ బడుగు చంద్ర శేఖర్, లయన్స్ గ్రంధి అపర్ణప్రసాద్, బాబురావు, సుబ్బారావు, గుప్తా, లంకలపల్లి మధుబాబు, రామకృష్ణ మాజీ కౌన్సిలర్ ఈగల త్రిమూర్తులు, రాజా త్రినాధ్, దాసరి వెంకటేశ్వర రావు, ఈశ్వర్, దంగేటి ముఖర్జీలు పాల్గొన్నారు.

## గాంధీ జయంతి, దసరా శుభాకాంక్షలు తెలిపిన ఎంపి



**ఏలూరు,మేజర్ న్యూస్ :** చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక దసరా పండుగ అనిఎంపీ పుట్టా మహేష్ కుమార్ అన్నారు. ప్రజలకు గాంధీ జయంతి,దసరా శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రం ఆర్ధిక కష్టాల్లో ఉన్నా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలను విజయవంతంగా అమలు చేసిందని. కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం జీఎస్టీ సంస్కరణల తో ప్రజలపై ధరల భారం తగ్గించి ఈ దసరా పండుగను మరింత సంతోషంతో జరుపుకునేట్లు చేసిందన్నారు ఎంపీ పుట్టా మహేష్ కుమార్. ఈ విజయదశమి సందర్భంగా దుర్గమ్మ అమ్మవారి చల్లని చూపులు అందరిపై ఉండాలని, చేసే పనులన్నీ అమ్మవారి ఆశీస్సులతో విజయవంతం కావాలి కోరుకుంటున్నానని చెబుతూ ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపారు.

## పాప వివరాలు తెలిస్తే చెప్పండి : పోలీసుల విజ్ఞప్తి



**ఏలూరు, మేజర్ న్యూస్ :** ఏలూరు ఆశ్రమం హాస్పిటల్ దగ్గరలో బుధవారం సాయంత్రం రైల్వే బ్రిడ్జి పక్కన నేషనల్ హైవే ఆనుకుని ఉన్న చెట్ల పొదలలో సుమారు ఆరు సంవత్సరాలు వయసు గల గుర్తు తెలియని పాపను గుర్తించడం జరిగింది. ఎవరో గుర్తు తెలియని వ్యక్తుల ఈ పాపను వదిలిపెట్టి వెళ్లిపోయారు. ఎవరికైనా ఈ పాప వివరాలు తెలిసిన వెంటనే ఈక్రింద నంబర్లకు తెలియజేయగలరు. డి.ఎస్.పి 9440796603, 9440796604- వన్ టౌన్ సిఐ,9440796636 ఏలూరు రూరల్ ఎస్ఐకి సమాచారం అందించ వలసినదిగా ఏలూరు వన్ టౌన్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ విజ్ఞప్తి చేశారు.

## సూపర్ సిక్స్ పథకాలతో ప్రజల్లో సంతృప్తి : టిడిపి నేత మేఘూలాదేవి



**కొయ్యలగూడెం రూరల్,మేజర్ న్యూస్ :** శ్రీ శక్తి పథకం ద్వారా ప్రయాణించే మహిళలను ,వృద్ధులను కండక్టర్లు అగౌరవపరచకుండా ఈ పథకం ఎక్కువ మహిళలకి అందేలా చూడాలని తెలుగుదేశం పార్టీ ఆర్గనైజింగ్ కార్యదర్శి గంగిరెడ్ల మేఘూల దేవి అన్నారు. కొయ్యల గూడెం బస్టాండ్‌లో శ్రీ శక్తి పథకం,జీఎస్టీ ,కూటమి ప్రభుత్వం. పనితీరుపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సూపర్ సిక్స్‌లో భాగంగా శ్రీ శక్తి పథకం ద్వారా మహిళలకు ఉచిత ప్రయాణాన్ని అందజేస్తుందనిఈ పథకం మహిళలకు ఎంతగానో ఉపయోగపడుతుం దన్నారు. మహిళలు వృద్ధులైన తమ తల్లిదండ్రులను పరామర్శించుటకు అంతే కాకుండా వికలాంగులకు, చిన్నారులకు,ఎంతో దోహదపడుతుందని తెలియజేశారు. రానున్న ఎన్నికల్లో తమ ఓటు కూటమి ప్రభుత్వంకే వేసి చంద్రబాబు నాయుడును చేస్తామని తెలుపుతున్నారనే ఆమె అన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో దుస్తులు పంపిణీ





జంగారెడ్డిగూడెం,మేజర్ న్యూస్: జంగారెడ్డిగూడెం లయన్స్ క్లబ్ చేస్తున్న సేవా కార్యక్రమాలు ఆదర్శంగా ఉన్నాయని చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ అన్నారు. స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద బుధవారం స్థానిక లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు గాంధీ జయంతి సందర్భంగా నూతన దుస్తుల బహుకరణ కార్యక్రమం జరిగింది. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు దాసరి శేషు కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో డిఎస్పి రవిచంద్ర మాట్లాడుతూ పట్టణ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడటంలో పారిశుద్ధ్య కార్మికులకు పాత్ర అనిర్వచనీయం అన్నారు. క్లబ్ అధ్యక్షులు దాసరి శేషు మాట్లాడుతూ గాంధీ జయంతి సందర్భంగా 100 మంది పారిశుద్ధ్య కార్మికులకు నూతన వస్త్రాలను లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అంద చేశామని తెలిపారు. వీరిలో 80 మంది పురుషులు,20 మంది మహిళలు ఉన్నారని తెలిపారు. లయన్స్ క్లబ్ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. క్లబ్ సెక్రెటరీ కొప్పుల రవిచంద్ర రెడ్డి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ కె.వెంకటరమణ,కౌన్సిలర్లు నంబూరి రామచంద్ర రాజు, వలవల తాతాజీ, పట్టణ టిడిపి అధ్యక్షులు కొండ్రెడ్డి కిషోర్,కూటమి నాయకులు పాల్గొన్నారు. సీఐ భూషణ్,లయన్స్ క్లబ్ నాయకులు అల్లూరి సురేష్,మద్దిపాటి నాగేశ్వర రావు,ఉక్కుర్తి సీతారాం,నంగులూరి జగద కుమార్, పాల్గొన్నారు.

## తెల్లవారకముందే పెన్షన్ అందించడం టిడిపికే సాధ్యం



**ఇరగవరం,మేజర్ న్యూస్ :** 1వ తేది తెల్లవారకముందే తలుపు తట్టి పెన్షన్ అందించి చరిత్రను తిరగరాయడం టీడీపీ కే సాధ్యమని తూర్పువిప్పర్రు టీడీపీ నాయకులు,మాజీ సర్పంచ్ ఆకేటి నరశింహ రావు అన్నారు. బుధవారం ఎన్ టీ ఆర్ భరోసా పెన్షన్ పంపిణి కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ గత ప్రభుత్వం పెన్షన్ పంపిణికి గ్రామంలో ఉన్న వాలంటీర్లు అందరూ తలోదిక్కుకు వెళ్లి పెన్షన్ పంపిణి చేసిన 50శాతం కూడా పంపిణి చేయలేకపోయివారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఉన్న సిబ్బందినే వినియోగించి మొదటిరోజే 90శాతం పంపిణి పూర్తిచేయించిన ఘనత టీడీపీదే అన్నారు.ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా పనిచేస్తున్న కూటమి ప్రభుత్వలక్ష్యాన్ని గుర్తించాలన్నారు.ఈ కార్యక్రమంలో టీడీపీ గ్రామధ్యక్షులు జడ్డు నర్సింహా మూర్తి, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఉపాధి కోసం ఊరు వెళితే పాముకాటుకు గురై యువకుడి మృతి



**తాడేపల్లిగూడెం / గిద్దలూరు,మేజర్ న్యూస్ :** కుంచనపల్లి గ్రామానికి చెందిన 28 సంవత్సరాల దేబరిక సురేష్‌కు, సత్యవతి అనే అమ్మాయితో ఐదు సంవత్సరాల క్రితం వివాహమైంది. రాడ్ బెండింగ్ వర్క్ చేసుకుని జీవనం గడుపుతున్నాడు. ప్రకాశం జిల్లా గిద్దలూరు వద్ద పనిచేయడానికి వెళ్లి మంగళవారం పనికి వెళ్లి వచ్చి గదిలో పడుకొని ఉండగా వీపు పైన పాముకాటు కాటు వేసింది. స్థానికులు దానిని ప్రమాదకరపాముగా గుర్తించి చంపివేశారు. ప్రథమ చికిత్స అనంతరం మృత్యువాత కు గురయ్యాడు. ప్రస్తుతం సత్యవతి 9 నెలల గర్భవతి కావడం కుంచనపల్లి గ్రామం శోకసముద్రంలో ఉంది. ప్రభుత్వ సాయం కోసం సత్యవతి కుటుంబం ఎదురు చూస్తుందంటూ స్నేహితులు సూర్య ప్రతినిధి వద్ద వాపోయారు.

## ఏలూరు ఐదవ డివిజన్లో పెన్షన్లు పంపిణీ



**ఏలూరు, మేజర్ న్యూస్:** బుధవారం ఉదయం ఏడు గంటల నుంచి 10గంటల వరకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా నాయకులు,కార్యకర్తలు ఉదయాన్నే ఇంటింటికి వెళ్లి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీలో భాగస్వాములు కావాలని ఇచ్చిన పిలుపుమేరకు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి) ఆదేశాను సారం స్థానిక 5వ డివిజన్ ఇంచార్జి మతి దాసరికామేశ్వరి ఆంజనేయులు ఆధ్వర్యంలో పెన్షన్లు అందజేశారు. శాస్త్రి నగర్,శ్రీ రామ్ నగర్,కళావంతుల కాలనీ,నాగేంద్ర కాలనీ చెంచు కాలనీ లలో ఆయా గ్రామ సచివాలయం సిబ్బందితో కలిసి ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఏపీ ఎస్సీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి ఆంజనేయులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు చేసిన వాగ్దానాలలో భాగంగా సూపర్- సిక్స్ సూపర్ హిట్ అయిందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధికి అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ బూత్ ఇంచార్జిలు కంపా విటల్ , పెదకంశెట్టి దాలరాజు, పరసా ప్రసాద్,మా ఊరి గంగాధర్ రావు డివిజన్ అధ్యక్షులు పర్సా రాంబాబు ప్రధాన కార్యదర్శి మన్నెం రవికృష్ణ తదితరులు పాల్గొన్నారు.


దసరా శుభాకాంక్షలు
ఇంటర్ నేషనల్ వైశ్య ఫౌండేషన్ రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికైన,
ఏలూరు జిల్లా, ఉంగుటూరు మండలం, కైకరం శ్రీమంతుడు
డాక్టర్. కోనా శ్రీనివాసరావు B.Com., గారికి
శ్రీ వరసిద్ధి వినాయక రైస్ మిల్ ప్రొప్రయిటర్, కైకరం.
కోనా ఛారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ & ఫౌండర్, కైకరం.
మా హృదయపూర్వక అభినందనలు
శ్రీ కోనా వెంకట హనుమాన్ బాబు శ్రీమతి వెంకట కళ్యాణి గారు
ప్రపంచ ఆర్యవైశ్య మహా సభ రాష్ట్ర యువజన సంఘ గౌరవ అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్
శ్రీ మారం వెంకటేశ్వరరావు గారు
గౌరవ అధ్యక్షులు శ్రీ ఆర్యవైశ్య సంఘం, తాడేపల్లిగూడెం, జనసేన నాయకులు,
శ్రీ వబిలిశెట్టి నటరాజు గారు
ఉత్సవ కమిటీ చైర్మన్ శ్రీ ఆర్యవైశ్య సంఘం, తాడేపల్లిగూడెం, రియల్టర్
శ్రీ కార్లపేర శ్రీరామచంద్రమూర్తి గారు
అధ్యక్షులు: శ్రీ ఆర్యవైశ్య సంఘం, తాడేపల్లిగూడెం,
శ్రీ నున్న వాల త్రిపుర సుందరరావు గారు
ప్రధాన కార్యదర్శి శ్రీ ఆర్యవైశ్య సంఘం, తాడేపల్లిగూడెం,
శ్రీ భోగవిల్లి రమేష్ గారు
కోశాధికారి శ్రీ ఆర్యవైశ్య సంఘం, తాడేపల్లిగూడెం,
శ్రీ ఆలపాటి కృష్ణ కుమార్ (చిన్నా) గారు
ఆలయ కార్యదర్శి శ్రీ ఆర్యవైశ్య సంఘం, తాడేపల్లిగూడెం,
శ్రీ నారాయణ రాంబాబు గారు
రథోత్సవ కమిటీ చైర్మన్ శ్రీ ఆర్యవైశ్య సంఘం, వాసవి క్లబ్ పూర్వ అధ్యక్షులు, తాడేపల్లిగూడెం,
శ్రీ తటవర్తి మల్లిఖార్జునరావు గారు
ఉపాధ్యక్షులు శ్రీ ఆర్యవైశ్య సంఘం, సింహపురి ఏజన్సీస్, తాడేపల్లిగూడెం.
శ్రీ కాండూరి శ్రీరామచంద్రమూర్తి గారు
ఉపాధ్యక్షులు శ్రీ ఆర్యవైశ్య సంఘం, తాడేపల్లిగూడెం.
నవరత్నాల టీమ్, తాడేపల్లిగూడెం.
శ్రీ కార్లపేర సూర్యనారాయణ గారు
ఉపాధ్యక్షులు శ్రీ ఆర్యవైశ్య సంఘం తాడేపల్లిగూడెం.
శ్రీ సిమయమంతుల వైకుంఠం గారు
అయ్యప్ప ఎంటర్ ప్రైజస్, మొబైల్ హబ్-1,2. వాసవి క్లబ్ పూర్వ అధ్యక్షులు, తాడేపల్లిగూడెం,
శ్రీ కార్లపేర వీర్రాజు గుప్త గారు
సహాయ కార్యదర్శి, శ్రీ ఆర్యవైశ్య సంఘం, తాడేపల్లిగూడెం.
శ్రీ నారాయణ రాజా గారు
ప్రొ: సంజయ్ జ్యువెలర్స్, వాసవి జ్యువెలర్స్, తాడేపల్లిగూడెం.
శ్రీ గ్రంధి శ్రీనివాస వరప్రసాద్ గారు
కార్యవర్గ సభ్యులు శ్రీ ఆర్యవైశ్య సంఘం, తాడేపల్లిగూడెం.
శ్రీ మానేపల్లి సుబ్రహ్మణ్యం గారు
కార్యవర్గ సభ్యులు శ్రీ ఆర్యవైశ్య సంఘం, తాడేపల్లిగూడెం.
శ్రీ నున్న ఆనంద్ గారు
ప్రత్యేక ఆహ్వానితులు వాసవిక్లబ్ పూర్వాధ్యక్షులు, తాడేపల్లిగూడెం.
శ్రీ పసుమర్తి అనిల్ కుమార్ గారు
వాసవి క్లబ్ అధ్యక్షులు తాడేపల్లిగూడెం.
శ్రీ మండా పవన్ గారు
వాసవి క్లబ్ కార్యదర్శి తాడేపల్లిగూడెం.
శ్రీ ముత్తా శ్రీధర్ గుప్త గారు
వాసవి క్లబ్ కోశాధికారి తాడేపల్లిగూడెం.
శ్రీ పులవర్తి తిరుపతి వెంకట పుల్లయ్య గారు
చిన్ని లక్ష్మీదేవి పాన్ షాప్, తాడేపల్లిగూడెం.
శ్రీ పులవర్తి మల్లిఖార్జునరావు గారు
మెంబర్‌షిప్ కమిటీ చైర్మన్ శ్రీ ఆర్యవైశ్య సంఘం తాడేపల్లిగూడెం.
శ్రీ పెనుగొండ శ్రీనివాస్ గారు
ప్రొ: వాసవిపెయింట్స్
ఉపాధ్యక్షులు శ్రీ ఆర్యవైశ్య సంఘం,తాడేపల్లిగూడెం.
శ్రీ తటవర్తి మహేష్ గారు
ప్రొ: సింహపురి జ్యుయలర్స్
తాడేపల్లిగూడెం.
శ్రీ పొన్నగంటి నాగలక్ష్మీనారాయణ గారు
ఉపాధ్యక్షులు శ్రీ ఆర్యవైశ్య సంఘం,
తాడేపల్లిగూడెం.
శ్రీ పులవర్తి రాంపండు గారు
ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్
తాడేపల్లిగూడెం.
శ్రీ కారంశెట్టి ప్రసాద్ గారు
కార్యవర్గ సభ్యులు శ్రీ ఆర్యవైశ్య సంఘం,
తాడేపల్లిగూడెం.
నున్న లక్ష్మీనారాయణ పెయింట్స్
తాడేపల్లిగూడెం.
శ్రీ కొల్లా నాగసురేష్ గారు
కార్యవర్గ సభ్యులు శ్రీ ఆర్యవైశ్య సంఘం,
తాడేపల్లిగూడెం.
శ్రీ ముత్తా జగన్నాధం గారు
కార్యవర్గ సభ్యులు శ్రీ ఆర్యవైశ్య సంఘం,
తాడేపల్లిగూడెం.
శ్రీ సన్నిధి సూర్యనారాయణమూర్తి గారు
ప్రత్యేక ఆహ్వానితులు, శ్రీ ఆర్యవైశ్య సంఘం,
తాడేపల్లిగూడెం.
శ్రీమతి పచ్చిపులుసు శారధ రాణి
శ్రీమతి మాటూరి శిరీష, శ్రీమతి కొల్లా రోజ
ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ
శ్రీమతి కాండూరి కనకదుర్గ, శ్రీమతి మాటూరి శిరీష
శ్రీమతి పొన్నగంటి జగత స్వర్ణకాంతి
ప్రపంచ ఆర్యవైశ్య మహిళా సంఘం
శ్రీమతి చొప్పర్ల రుక్మిణి నాగ రామలక్ష్మీ
శ్రీమతి కారుమూరి సునీత, శ్రీమతి నున్న సత్యప్రియ
ప్రపంచ ఆర్యవైశ్య వనిత క్లబ్
శ్రీ మద్దుల నాగ వెంకట ప్రసాద్ గారు
కార్యవర్గ సభ్యులు, తాడేపల్లిగూడెం.
పట్టణ ప్రజలకు, భక్తులకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు,
విజయదశమి శుభాకాంక్షలు
గొర్రెల శ్రీధర్ శ్రీమతి సునీత
రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి, తాడేపల్లిగూడెం మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్
మాజీ కౌన్సిలర్
దసరా, దీపావళి శుభాకాంక్షలతో.....
బాణాసంచా హోల్‌సేల్ & రిటైల్ వ్యాపారస్తుల సంఘం, తాడేపల్లిగూడెం, ప॥గో॥జిల్లా.